

కాకినాడలో జెండా వందనం చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కాకినాడ



తూర్పుగోదావరి | కోనసీమ | అల్లూరి జిల్లా

మదిమదిలో దేశభక్తి ఉప్పొంగింది.. జైహింద్.. జైహింద్ నినాదాలతో మార్మోగింది.. వినువీధిలో మువ్వన్నెల జెండాను చూస్తూ జనం మురిసిపోయారు.. మరికొంత మంది తమ గుండెలపై జెండాను మోస్తూ గర్వంగా ఫీలయ్యారు.. ఎక్కడ చూసినా.. ఎటు చూసినా జనం మువ్వన్నెల సందడిలో మునిగితేలారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా కేంద్రంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జెండాను ఎగురవేశారు. తూర్పుగోదావరి జిల్లాలో మంత్రి కందుల దుర్గేష్, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి వాసంశెట్టి సుభాష్, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్ దినేష్‌కుమార్ జెండా ఎగురవేశారు.



రాజానగరంలో చిన్నారి గాంధీ | కొవ్వూరులో చిన్నారుల దేశభక్తి

జయహో

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం



మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్



నమస్కరిస్తున్న ఉమ్మడి జిల్లా జడ్జి గంధం సునీత

- అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం
- 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం
- కూటమి పాలన సూపర్ హిట్
- జెండా వందనంలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అడుగులు వేస్తున్నాం.. అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం.. పీ4లో భాగంగా మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానిస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కాలేజీలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వరుసగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలందరికీ ఉచిత ప్రయాణ పథకాలు అమలు చేశామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, రూ.3 వేల నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు రూ.1500 ఆర్థిక సహాయం వంటి వాటిని రానున్న రోజుల్లో అమలు చేస్తామని వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా కింద 17 కేటగిరీల్లో పింఛన్లు అందిస్తున్నా మన్నారు. జిల్లాలో ఐదు అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నామన్నారు.అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో తొలి విడతగా లక్షా 14 వేల 991 మంది రైతులకు రూ. 57 కోట్ల 50 లక్షలు, పీఎం కిసాన్ కింద 20వ విడతలో లక్షా 3 వేల 834 మందికి రూ.20 కోట్ల 76 లక్షలు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద 17 కేటగిరీల్లో 2 లక్షల 36 వేల 331 మందికి ప్ర నెలా 1న రూ. 103కోట్ల 26 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అమలు చేస్తున్నా మన్నారు. జిల్లాలో అఖండ గోదావరి పథకం కింద రూ.94.44 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాజానగరం మండలం కలవచర్లలో 104 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన పారి శ్రామిక పార్కు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. పుష్కరాలకు రుడా ద్వారా రూ.5.52 కోట్లతో రాజమహేంద్రవరంలో రోడ్లు, పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు.జిల్లాలో గనుల శాఖ ద్వారా ఇప్పటి వరకూ 36 లక్షల 24 వేల టన్నుల ఇసుకను ప్రజలకు ఉచితంగా సరఫరా చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు.కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా జిల్లా అభివృద్ధి చేస్తున్నా మన్నా రు.స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను సత్కరించారు.కా ర్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బల రామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు,జేసీ చిన్నరాముడు, ఎస్పీ డి.నరసింహకిశోర్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజన నృత్యం చేస్తున్న మంత్రి దుర్గేష్



ఎమ్మెల్యే బత్తుల



జెండా వందనం చేస్తున్న మంత్రి దుర్గేష్



డీఆర్‌వో సీతారామ్మూర్తికి ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్, ఎస్పీ





అప్పలకొండ | వాసుదేవరావు | నరసింహారావు
సుబ్బారావు | రాణి సుస్మిత | తిలక్‌కుమార్ | వెంకటేశ్వరరావు | మాధవరావు
రామలింగేశ్వర్ | వైఎస్ఎన్ మూర్తి | సరళవందనం | దివ్యశ్రీ | కె.గోపినాథ్
వీణాదేవి | భాస్కరరెడ్డి | ఎన్.పద్మ | డాక్టర్ ప్రియాంక | డాక్టర్ సూర్యప్రభ
సునీల్ వినయ్ | నిర్మలకుమారి | సురేష్‌కుమార్ | ఎస్‌వీఎస్ మూర్తి | సుభాషిణి

ఉత్తమ అధికారులు 437

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 70 మంది జిల్లా అధికారులు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.అన్ని ప్రభుత్వ విభాగాల్లో 437 మంది వివిధ కేడర్ల అధికారులు,ఉద్యోగులకు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్, జేసీ చిన్నరాముడు ప్రశంసాపత్రాలు అందజేశారు.

అదిరెను..శకటం



12 శకటాల ప్రదర్శన

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వివిధ దళాల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కవాతుకు పరేడ్ కమాండర్‌గా డీఏఆర్ టీవీఆర్‌కే కుమార్ నాయకత్వం వహించారు. కవాతులో సన్మాన్ గార్డ్, సివిల్ పురుషులు, ట్రాఫిక్, సివిల్ మహిళలు, హోం గార్డులు, ఎన్‌సీసీ బాలికలు, యువ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ బాలురు వంటి 8 దళాలు పాల్గొన్నాయి. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 12 శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఏపీఈపీడీసీఎల్ (విద్యుత్ సంస్థ)శకటం ప్రథమ, వ్యవసాయం అండ్ హార్టికల్చర్ ద్వితీయ, సాంఘిక సంక్షేమశాఖ శకటం తృతీయ, పశుసంవర్థకశాఖ శకటం నాలుగో స్థానం, పర్యాటకశాఖ శకటం ఐదో స్థానం సాధించాయి.

మువ్వన్నెల ప్రదర్శన





రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో పరేడ్



జట్టుగా..కలిసికట్టుగా..



మహిళల ఉచిత బస్ పథకం ప్రారంభించి అదే బస్‌లో ప్రయాణిస్తున్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కలెక్టర్ ప్రశాంతి.. అందరికీ బస్ టిక్కెట్టు కొనుగోలు చేస్తున్న మంత్రి దుర్గేష్

ఆర్టీషీ బస్

మహిళల ఉచిత బస్ పథకం ప్రారంభించిన మంత్రి దుర్గేష్



కొవ్వూరులో టిమ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి.. నల్లజర్లలో బస్ ఎక్కిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మహిళలకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, మహిళా సాధికారత కోసమే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి - మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని మంత్రి దుర్గేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులతో కలిసి మంత్రి దుర్గేష్ కొంతదూరం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు.ఈ మేరకు టిక్కెట్ కూడా కొనుగోలు చేశారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కూటమి సంక్షేమంతో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రాలేదని, రాష్ట్రంలో ప్రతిపక్షం అనే మాటే లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణాధికారి వైఎస్ఎన్ మూర్తి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, డీఎం మాధవ్ పాల్గొన్నారు.



మహిళలకు ప్రయోజనం

ఉచిత బస్ పథకం మాలాంటి దిగువ మధ్య తరగతి మహిళలకు ఎంతో ఉపయోగకరం. చిన్నపాటి ఉద్యోగాలు చేసుకునేవారికి మరింత ప్రయోజనం.ఉచిత బస్సు వల్ల పుణ్యక్షేత్రాలకు, పండుగలు, ఇతర సమయాల్లో రాకపోకల ఖర్చులు తగ్గుతాయి. కుటుంబ ఆదాయంలో ఎంతో కొంత మిగులుతుంది.



రాజమండ్రిలో ఉచిత బస్ ఎక్కి మహిళల అభివాదం

కన్నుల పండువగా..

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంగన్వాడీ చిన్నారుల ఫ్యాషన్ డ్రెస్ కాంపిటీషన్ ఆకట్టుకుంది. ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు జయం మనదే అంటూ నృత్య ప్రదర్శన చేశారు. ప్రభుత్వ సంగీత కళాశాల, ట్రిప్స్ ఇంటర్నేషనల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్, గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆనందనగర్, లాలాచెరువు మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తి స్ఫూర్తి ప్రదర్శనలు చేశారు. సంక్షేమ శకటంతో పాటు వచ్చిన వారు గిరిజన నృత్యం చేస్తుండగా మంత్రి దుర్గేష్ వారితో జతకలిశారు. కొద్దిసేపు థింసా నృత్యానికి అడుగుల వేశారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ, ఆనందనగర్ మునిసిపల్ స్కూల్ ద్వితీయ, ట్రిప్స్ స్కూల్ తృతీయ స్థానంలో నిలిచాయి. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేశారు.





అడిషనల్ ఎస్పీలు మురళీకృష్ణ, ఏవీ సుబ్బరాజు, చెంచురెడ్డి, డీఎస్పీలు రవికుమార్, రమేష్‌బాబు, విద్య శ్రీకాంత్‌లకు ఉత్తమ సేవా పతకాలు అందజేస్తున్న మంత్రి దుర్గేష్ చిత్రంలో కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ కిశోర్



పల్లెకు స్వచ్ఛ రథం!

ప్రారంభించిన మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పల్లెల్లో పెరుగుతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి స్వచ్ఛ రథం కార్యక్రమం ఒక మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్సులో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో స్వచ్ఛ రథం వాహనాలను కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిషోర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అందరం కలిసికట్టుగా స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. స్వచ్ఛ రథం రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలో ఇంటింటా తిరుగుతూ గృహాల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటికి ప్రత్యామ్నాయంగా స్నానం సబ్బులు, బట్టలు ఉతికే సబ్బులు, నూనె ప్యాకెట్లు, ఉల్లిపాయలు వంటి సరుకులను అందజేస్తారన్నారు.



కేంద్ర కారాగారం డీ-అడిక్షన్ సెంటర్‌లో పోస్టులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్‌లో తాత్కాలికంగా విధులు నిర్వర్తించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జైళ్ల శాఖ కోస్తాంధ్ర ప్రాంత డీఐజీ ఎంఆర్ రవికిరణ్ తెలిపారు. ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, అకౌంటెంట్ కం క్లర్క్, కౌన్సెలర్, సామాజిక కార్యకర్త, నర్సు(పురుష), వార్డుబాయ్, పీర్ ఎడ్యుకేటర్ పోస్టులు ఉన్నాయన్నారు.ఆసక్తి కలిగిన 21 నుంచి 35 ఏళ్లలోపు వారు సెప్టెంబరు 15లోపు రిక్రూట్‌మెంట్ ఛైర్మన్ కం డీఐజీ, జైళ్ల శాఖ కోస్తాంధ్ర ప్రాంతం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా, రాజమహేంద్రవరం అడ్రసులో దరఖాస్తులు అందజేయాలని, పోస్టులో కూడా పంపించవచ్చన్నారు. అర్హతలు తదితర వివరాలు కేంద్ర కారాగార నోటీసు బోర్డులో ప్రదర్శించామని, నేరుగా వచ్చి పరిశీలించుకోవచ్చన్నారు.

పెరుగుతోన్న గోదావరి

ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2,51,618 క్యూసెక్కుల దిగువకు విడుదల



కాటన్ బ్యారేజ్ నుంచి ప్రవహిస్తున్న వరద నీరు



పోశమ్మ గండి వద్ద పెరుగుతోన్న గోదావరి

ధవళేశ్వరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావం కారణంగా కురుస్తున్న వర్షాలతోపాటు ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి స్వల్పంగా పెరుగుతూ ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2.29లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి ప్రవహించగా సాయంత్రానికి బ్యారేజీ 175 గేట్లను అరమీటరు మేర ఎత్తి 2,51,618 క్యూసెక్కులను దిగువకు విడిచిపెట్టారు. దీంతో ధవళేశ్వరంగా వద్ద గోదావరి నీటి మట్టం 10.50 అడుగులుగా నమోదయింది. ప్రస్తుతం పరిస్థితుల్లో మరో 30వేల క్యూసెక్కులు వరకు ప్రవాహం పెరిగి ఆపై తగ్గుముఖం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం కాటన్ బ్యారేజీ నుంచి 3 డెల్టాలకు 3200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన భద్రాచలం వద్ద స్వల్పంగా పెరుగుతున్న నీటి మట్టం 26.80 అడుగులకు చేరుకుంది.

వరద నీటిలోనే గండిపోశమ్మ ఆలయం

దేవీపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద నీరు చేరి అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలైన కొండ మొదలు, నడిపూడి, కచ్చులూరు, తాళ్లూరు, సుద్ధకొండ, తెలిపేరు, మంటూరు, మడిపల్లి, అగ్రహారం, మూడపాడు, తోయ్యేరు, పూడిపల్లి తదితర గ్రామాలను అనుకుని ప్రవహిస్తోంది. పుణ్యక్షేత్రమైన స్వయంభూ మాత్రశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వరద నీటిలోనే ఉంది. ఈ వరద ఇలానే కొనసాగితే శనివారం సాయంత్రానికి అమ్మవారి ఆలయ గోపురాన్ని తాకే అవకాశం ఉంది. గత 2 నెలల నుంచి గోదావరి వరద ఆలయాన్ని తాకడంతో అమ్మవారి దర్శనాన్ని ఆలయ అధికారులు నిలుపుదల చేశారు. పాపికొండల విహారయాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను వరద ఉధృతంగా ఉండడంతో అధికారులు గతంలోనే నిలిపారు.

సత్యదేవుడికి బస్సు బహూకరణ

రూ.32 లక్షల విలువైన బస్సును అందజేసిన అరబిందో ఫార్మా సంస్థ



అన్నవరంలో ఆలయానికి బస్సును అందజేస్తున్న అరబిందో ప్రతినిదులు

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుడి దర్శనానికి విచ్చేసే భక్తులు రత్నగిరి నుంచి సత్యగిరికి ఉచితంగా ప్రయాణం చేసేందుకు అరబిందో ఫార్మా రూ.32 లక్షల విలువైన 42 మంది సిటింగ్ సామర్థ్యం కలిగిన బస్సును శుక్రవారం అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధులు ఎం.రామకృష్ణ, జెవిఎస్.రెడ్డి ఈవో వీర్ల సుబ్బారావుకు అందజేశారు. కొండపై ప్రయివేట్ వాహనాల ధరల బాదుడుతో అధికారుల విన్నపానికి ఈ విరాళం అందించినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థప్రతినిదులను ఈవో అభినందించారు. ఈ బస్సును భక్తుల ఉచిత రవాణాకు వినియోగిస్తామని ఆలయ ఈవో తెలిపారు.

త్యాగధనుల స్ఫూర్తితో సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

స్వాతంత్ర్య వేడుకల్లో అల్లూరి కలెక్టర్



పాడేరులో మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్

పాడేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగధనుల స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ అన్నారు. స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా పీ4 విధానాన్ని అమలు చేయడానికి జిల్లాలో 92,214 నిరుపేద కుటుంబాలను గుర్తించామని, వారికి సహాయం, ప్రోత్సాహం చేసేందుకు మార్గదర్శిల ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే 21,613 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 763 మంది మార్గదర్శిలను గుర్తించామన్నారు. గిరిజన సంక్షేమ విద్యాశాఖ ఆధ్వర్యంలో 61 వేల 13 మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు బాలికలకు గుత్తులపుట్టులో, బాలురకు దిగువమోదాపుట్టులో సూపర్-50 పేరిట ప్రత్యేక తరగతులు నిర్వహించామని, టెన్త్‌లో వారంతా 400 పైబడిన మార్కులు సాధించి, చక్కని విద్యా సంస్థల్లో చేరారన్నారు. జిల్లాలో విద్యాలయాల్లోని విద్యా కిట్‌లతోపాటు 1 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 1,01,170 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిచేకూరిందన్నారు. అలాగే జిల్లాలో 64 పీహెచ్‌సీలు, పాడేరులోని 200 పడకల ఆస్పత్రి, అరకులోయ, చింతపల్లిలో వంద పడకలు, ముంచంగిపుట్టులో 30 పడకల ఆస్పత్రుల్లో గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పర్యాటకాభివృద్ధిలో భాగంగా రూ.90 లక్షలతో చాపరాయి జలపాతం వద్ద వివిధ పనులు చేశామన్నారు. కొత్తపల్లి జలపాతాన్ని రూ.10 లక్షలతో, చెరువులవేనం వ్యూపాయింట్‌ను ఎంపీ లాడ్స్ నిధులు రూ.26.5 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న నాలుగేళ్లలో కొత్త ఎకో టూరిజం కేంద్రాలు ఏర్పాటుకు రూ.10కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ, సబ్‌కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డీఎఫ్‌వో పీవీ.సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన నేత వంపూరు గంగులయ్య, అధికారులున్నారు.

రత్నగిరిపై మువ్వన్నల రెపరెపలు



అన్నవరం దేవస్థానంలో జెండావందనం చేస్తున్న ఈవో సుబ్బారావు, సిబ్బంది

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో ఈవో వీర్ల సుబ్బరావు శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎందరో త్యాగదనుల ప్రతిఫలమే దేశస్వాతంత్ర్యమని కొనియాడారు. ప్రతి ఒ క్కరూ దేశసేవకు పాటుపడాలని కోరారు.

డిప్యూటీ సీఎంకు మెమెంటో

కాకినాడ జిల్లా పరేడ్‌లో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్‌ను శుక్రవారం అన్న వరం దేవస్థానం ఈవో సుబ్బారావు సత్యదేవుడి మెమెంటో, ప్రసాదం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. పరేడ్‌లో స్వామివారి ప్రచారరథం పుష్పాలంకరణపై ప్రశంసించారు.



డిప్యూటీ సీఎం పవన్‌ను సత్కరిస్తున్న ఈవో

అత్యాచారం కేసులో హోంగార్డు అరెస్ట్

14 రోజుల రిమాండ్

ముమ్మిడివరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అత్యాచారం కేసులో కాట్రేనికోన మండల పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న బీర నాగరాజును శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న నాగరాజు హైవే మొబైల్ వాహనంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ముమ్మిడివరానికి యువతిని మోసం చేశాడు. పెళ్లికి నిరాకరించడంతో ఆమె ముమ్మిడివరం పోలీసులను ఆశ్రయించింది. ఆ యువతి ఫిర్యాదు మేరకు ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి శుక్రవారం నాగరాజును అరెస్ట్ చేసి ముమ్మిడివరం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుచగా నాగరాజుకు జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహ్మతుల్లా 14 రోజుల రిమాండ్ విధించినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అధికసంఖ్యలో పాల్గొన్న మహిళలు



ద్రాక్షారామలో వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

ద్రాక్షారామ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేలాది మంది మహిళా భక్తులు తరలివచ్చారు. అంచనాలకు మించి భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. మహిళలకు దాతల సహకారంతో చీర, జాకెట్టు, వరలక్ష్మి రూపు, ఇతర పూజా సామగ్రి ఉచితంగా అందజేశారు. 2 విడతలుగా వ్రతాలు నిర్వహించారు. వేదికపై వరలక్ష్మీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆలయ వేదపండితులు, అర్చకస్వాములు వ్రతం నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పందిళ్లలో మహిళలు వ్రతాలు ఆచరించారు. ఆలయ సిబ్బంది సేవలందించారు. కార్యక్రమాన్ని సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవానీ పర్యవేక్షించారు.



సామర్లకోట భీమేశ్వరాలయంలో వ్రతాలు చేస్తున్న మహిళలు

సామర్లకోటలో...

సామర్లకోట, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపురసుందరి అమ్మవారి మందిరం ముందు వందలాది మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో వేదపండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, రాజగోపాలశర్మ, అంజిబాబు, వెంకన్న, వినయ్ వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి చిత్రపటం ముందు పూజలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. దాతలు బిక్కిన పరమేశ్వరసాయి సత్యనారాయణ తదితరుల సౌజన్యంతో అమ్మవారి రూపులు, తోరములు, గాజులు, పసుపు, కుంకుమ, తదితర పూజా ద్రవ్యములు అందజేశారు. నిత్యాన్నదాన పథకంలో భాగంగా సుమారు 1500 మంది భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో గోకివాడ సర్పంచ్

ఉత్తమ పంచాయతీ అవార్డు స్వీకరణ





కేంద్ర మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్, కేంద్ర కార్యదర్శి వివేక్ భరద్వాజ్ నుంచి అవార్డు అందుకున్న సర్పంచ్

పిఠాపురం రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా పిఠాపురం మండలం గోకివాడ సర్పంచ్ కీర్తి హరనాథబాబు పాల్గొన్నారు. ఏపీ నుంచి పది మంది ఉత్తమ సర్పంచ్‌లకు ప్రభుత్వ అతిథులుగా ఎర్రకోట వేడుకల్లో పాల్గొనే అవకాశం లభించగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి హరనాథబాబును ఎంపిక చేశారు. ఎర్రకోట వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఉత్తమ పంచాయతీ అవార్డును కేంద్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్, కేంద్ర కార్యదర్శి వివేక్ భరద్వాజ్ నుంచి ఆయన అందుకున్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి



యువకుడి మృతదేహం

తునిరూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు. తుని-గుల్లిపాడు మధ్యలో యువకుడి తలకు బలమైన గాయాలు, కాళ్లు విరిగి మృతిచెంది ఉండడం గమనించిన రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియలేదని, తెలిసినవారు తుని జీఆర్‌పీ ఎస్ఐ జి.శ్రీనివాసరావును 9491619020లో సంప్రదించాలని కోరారు.

పిఠాపురంలో హోరాహోరీగా రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

పిఠాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాతబస్టాండు వద్ద గల మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న పదోవ రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి, పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో రెండో రోజు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన బాలబాలికల జట్లు తలపడ్డాయి. ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రీడాకారులు భారీగా తరలివచ్చారు. అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.



పోటీల్లో తలపడుతున్న గుంటూరు, తూర్పుగోదావరి జిల్లా బాలుర జట్లు

బిక్కవోలులో పిచ్చికుక్క స్వైర విహారం

ఎనిమిదిమందికి గాయాలు

బిక్కవోలు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో శుక్రవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఎనిమిది మందిని కరచింది. వారు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నారు. ఇందులో ఆరుగురిని కుక్క తీవ్రంగా కరవడంతో అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పిచ్చికుక్కను స్థానికులు కొట్టి హతమార్చారు.



గ్రామస్తుల చేతిలో హతమైన పిచ్చికుక్క



అనపర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

నిండుశోకంతో 'అర్బయిన్'

నగరంలో రక్త తర్పణం అర్పించిన ముస్లింలు



ఫీర్‌కు పూజలు చేస్తున్న భక్తులు



రక్తం చిందిస్తున్న ముస్లిం భక్తులు

మామిడికుదురు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఇమామ్ హుస్సేన్, అతని 72 మంది పరివారం కర్బలా పుణ్యభూమిలో వీరమరణం పొందిన సంఘటనను పురస్కరించుకుని 40 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే అర్బయిన్ కార్యక్రమం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరంలో శుక్రవారం నిండుశోకంతో జరిగింది. ముస్లింలు హుస్సేన్ హుస్సేన్ అంటూ బ్లేడులు, గొలుసులతో గుండెలు బాదుకుంటూ ఇమామ్ హుస్సేన్, అతని పరివారానికి రక్తతర్పణం అర్పించారు. మంజలే కర్బల నుంచి ఫీర్‌ను తీసి గుర్రంపై ఊరేగిస్తూ మాతం చేస్తూ మంజిలే కర్బలా వరకు ఊరేగింపు నిర్వహించారు. పలువురు భక్తులు ఫీర్‌ను దర్శించుకుని పూజలు చేశారు. నౌహాలు ఆల పిస్తూ ఒంటెలపై హమారీలను ఊరేగించారు. ఈ సందర్భంగా మంజిలే కర్బలా జరిగిన మ జ్లీస్‌లో మత ప్రభోదకుడు కర్బలా పుణ్యభూమిలో ఇమామ్ హుస్సేన్, అతని పరివారం వీరమరణం జరిగిన సంఘటనను భక్తులకు వివరించగా భక్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ వీరమరణం పొందిన వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాలన్నీ గురుహే తాజదారే పురాత్ ఆధ్వర్యంలో జరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రసాదం అందించి భోజన సదుపాయాలు కల్పించారు.

కోడి పందాలపై దాడులు

14 మంది అరెస్ట్

రూ.3700 నగదు, 3 కోళ్లు, 12 బైకులు స్వాధీనం

అనపర్తి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తి శివారులో కోడి పందాల శిబిరంపై శుక్రవారం అనపర్తి పోలీసులు దాడులు నిర్వహించారు. పెడపర్తిలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి పందాలు నిర్వహిస్తున్న 14 మం దిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.3700 నగదు, 3 కోళ్ళు, 12 బైకులు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపారు.



పెడపర్తిలో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కుళ్లిన స్థితిలో యువకుడి మృతదేహం

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



రాజమహేంద్రవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం మహాకాళేశ్వర దేవాలయం సమీపంలోని రైతు బజారు వెనుక గోడ పక్కన శుక్రవారం యువకుడి మృతదేహం కుళ్లిన స్థితిలో లభ్యం కావడం కలకలం రేపింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రైల్వే స్టేషన్‌లో సమోసాలు అమ్ముకునే సతీశ్‌కుమార్‌గా సంబంధీకులు గుర్తించారని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ శివ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం.. సతీశ్ కుమార్ (22) ధవళేశ్వరం ఐఓసీఎల్ కాలనీ(వాంబే గృహాలు)లో తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్నాడు. రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో సమోసాలు అమ్ముతుంటాడు. ఈనెల 8న రాత్రి 12.30గంటల సమయంలో టీవీ పెట్టడంతో తండ్రి మందలించాడు. దీంతో కోపంగా ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. తర్వాత బంధువులు 3రోజులు వెతికినా ఫలితం లేకపోవడంతో 11న ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ రోజు రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చేసిన తర్వాత సతీష్ రైల్వేస్టేషను ప్రాంతం నుంచి తెల్ల వారుజామున స్నేహితుడి ఫోనుతో అన్నయ్యకు ఫోన్ చేయగా ఇంటికి వెళ్లిపో అని అన్నయ్య చెప్పా డు. దాంతో ఫోన్ కట్ చేశాడు. కాగా సుమారు 10 అడుగుల ప్రహరీకి అవతల తుప్పల్లోకి సతీష్ మృతదేహం ఉంది. జన సంచారం లేకపోవడంతో ఎవరికీ కనిపించలేదు. దుర్వాసన వస్తుండడంతో స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దుస్తులు, చెప్పుల ఆధారంగా సతీశ్ అని సం బంధీ కులు గుర్తుపట్టారు. అయితే సతీష్‌పై బెది రించి డబ్బులు దోచుకోవడం వంటి కేసులు వన్‌టౌన్, త్రీటౌన్‌లో ఉన్నాయి. గంజాయి కేసులు కూడా ఉన్నా యని చెప్తున్నారు. సతీశ్ ఇంటి నుంచి బయటకు వచ్చేసి కనబడకుండాపోయిన పోయిన నాటి నుంచీ అతడి స్నేహితులు సతీశ్, నూరి ఆచూకీ కూడా తెలి యడంలేదని స్థానికులు చెప్తున్నారు.

సత్యదేవుడి సన్నిధిలో సినీ దర్శకుడు చందూ మొండేటి పూజలు

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం కాకినాడ జిల్లాలో అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో శుక్రవారం తండేల్ సినిమా దర్శకుడు చందూ మొండేటి స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంటా విష్ణు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆయనకు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు.



సత్యదేవుడి దర్శనం అనంతరం చందూ మొండేటి



కొంకుదురులో పారిశుధ్య కార్మికులను సత్కరించిన పంచాయతీ పాలకవర్గం

మువ్వన్నెల రెపరెపలు



రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి, బత్తుల, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బీవీఆర్

- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఆకట్టుకున్న సాంస్కృతి ప్రదర్శనలు
- విద్యార్థులకు బహుతుల ప్రదానం



ఎంపీపీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే గోరంట్ల

రాజానగరం, ఆగస్టు 15: భారతదేశ 79వ స్వాతంత్ర్య వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు వ్యాపార, వాణిజ్య సంస్థల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి, దేశ భక్తి గీతాలను ఆలపించారు.దీనిలో భాగంగా పలువురు చిన్నారుల భరతమాత, గాంధీజీ, సుభాష్ చంద్రబోస్ వేషధారణల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకున్నారు. రాజానగరంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని ఎంఈవో, వెలుగు, వ్యవసాయ, హౌసింగ్ కార్యాలయాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎంపీపీ మండారపు సీతారత్నం ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జీఏఎల్ఎస్ దేవి, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ) ప్రాంగణంలోని కళాశాల ల్లో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. చాన్సలర్, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. గైట్ ప్రాంగణంలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు. తూర్పుగోనగూడెంలోని ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ కళ్లెం ఉపేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజానగరంలో కెఎల్ఆర్ లెనోరా దంత వైద్య కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. జీఎస్ఎల్ వైద్య విద్యాసంస్థల ప్రాంగణంలో చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. అలాగే కానవరంలోని గాయత్రి విద్యా సంస్థలు, రాజానగరంలోని దివ్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మూర్తి,ప్రిన్సిపాల్ దేవిబంగారం, బర్ల సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధవళేశ్వరం: స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ టి.గణేష్ జెండా ఎగురవేసి సిబ్బందితో కలిసి గౌరవ వందనం చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ కార్యాలయం, భూ సేకరణ కార్యాలయం, ఆర్అండ్ఆర్ కార్యాలయంలోని సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ ఎస్.సరళావందనం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, కె.సతీష్, అంజనేయులు, చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి జి.వెంకట్రావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యాలయ ఆవరణను మూడు రంగుల జెండాలతో అలంకరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక జడ్పీ బాలి కోన్నత, బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎర్రకొండ డబ్బా ట్యాంక్ హైస్కూల్, హైవే హైస్కూల్ తదితర పాఠశాలల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూలు కమిటీలతో కలిసి కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

దివాన్‌చెరువు: స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో జరిగిన వేడుకలకు ఎస్ఐ నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచి దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం సురేష్, ఆర్ఐ ఉదయశంకర్, కోఆర్డినేటర్లు కిరణ్‌పాండే, శిరీష, డీన్ రామకృష్ణ, సీబ్యాచ్ ఇన్‌చార్జి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కడియం: స్థానిక తహశీల్దారు కార్యాయలం వద్ద తహశీల్దారు సునీల్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వెలుగుబంటి ప్ర సాద్, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ ఎ.వెంకటేశ్వరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఏవో సుబ్బారావు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు, జేఈ రమేష్, ఎస్ఐ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. జేగురుపాడులో సర్పంచ్ యాదల స్టాలిన్, దామిరెడ్డిపల్లిలో సర్పంచ్ ముద్రగడ సత్యస్వరూప, వీరవరంలో సర్పంచ్ బత్తుల జయంతి, కడియపులంకలో సర్పంచ్ మాదిశెట్టి పద్మావతి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ ముద్రగడ జమీ, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు. కడియం మస్‌జిద్ ఏ కౌసర్ ఆవరణలో జరిగిన వేడుకల్లో జమాతే ఇస్లామి హింద్ మండలాధ్యక్షుడు మహ్మద్ దాదాషరీఫ్, షేక్ రహీం, షేక్ సలీం, షేక్ ఖానం పాల్గొన్నారు. పొట్టిలంకలో ఎంపీటీసీ కలిదిండి విశాలాక్షి, గోవిందు, కొత్తపల్లి శ్రీరామ్, వాసా శ్రీనివాస్, దుళ్లలో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, గుర్రపు సత్యనారాయణ, ఉపసర్పంచ్ తోకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.కడియం షిర్డిసాయి విద్యానికేతన్‌లో విద్యాసంస్థల చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్ టి.శ్రీవిద్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పూర్వ విద్యార్థులు కేవీడీ హర్ష, రాజమహేంద్రవరం ఆదిత్య ఆయుర్వేద మల్టిస్పెషాలిటీ వైద్యుడు డాక్టర్ ఎస్ రఘురామ్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. విద్యార్థుల ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కడియపులంక సర్‌ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ మాదిశెట్టి పద్మావతి జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో నర్సరీ సంఘం డైరెక్టర్లు కొండేపూడి నాగు, తాడాల నాగేశ్వరరావు, గాజుల రత్తయ్య, పిల్లా శ్రీనువాసరావు, బోడపాటి సత్యనారాయణ పాల్గొన్నారు. స్థానిక ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు 280 అడుగుల జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో స్కూల్ అధినేత కర్రి యోహాను, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోరుకొండ: స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే గౌరవ వందనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అడ్డాల శ్రీను, బత్తుల గోపాలకృష్ణ, బదిరెడ్డి దొర, తాటికొండ శ్రీను, యర్రంశెట్టి పోలారావు తదితరులు పాల్గొన్నారు. కోరుకొండ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ, గాదరాడలో సర్పంచ్ దూది కాంతారావు, నర్సాపురంలో సర్పంచ్ కడియాల పాపారావు, కాపవరంలో సర్పంచ్ జాజుల రాము, పశ్చిమగోనగూడెంలో సర్పంచ్ రొంగల దేవిక, జంబుపట్నంలో సర్పంచ్ ఉల్లి అప్పన్నదొర, కోరుకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ యూవీవీఎస్ సూర్యకుమారి(దొరమ్మ), తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుస్వాగతం, బూరుగుపూడిలో డీఎల్‌పీవో ఎం.నాగలత జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ పీతా శ్రీను, కార్యదర్శి రమేష్‌బాబు, కంటే నాగ కేశవరావు, అడపా శ్రీనివాస్, ఎంపీడీవో పి.మహేంద్రప్రసాద్ పాల్గొన్నారు. కోరుకొండ డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ వై.శ్రీకాంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐ సత్యకిషోర్, ఎస్ఐ. నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే దోసకాయపలపల్లి, శ్రీరంగపట్నం కోటికేశవరం, మునగాల, గాడాల, బుచ్చింపేట, గుమ్ములూరు, కోటి, బొల్లేద్దుపాలెం, జంబుపట్నం గ్రామాల్లో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రాజమహేంద్రవరం కల్చరల్: స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల రామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత కార్యాలయ ఆవరణలోని మహాత్మ గాంధీ, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,బ్రిటిష్ దాస్య శృంఖలాలను తెంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినమన్నారు. నాటి స్వాతంత్ర సమరయోధులు కలలుగన్న నవ భారత నిర్మాణమే వారికి మనమందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు, దూరంగా ఉండాలన్నారు. మహిళల రక్షణ ప్రతీఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకలించి వేసేందుకు ఆనాడు ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ దేశ సమగ్రత, భద్రత, ప్రగతికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. దేశంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నిజమైన స్వాతంత్ర్య ఫలాలు పేదలందరికీ దక్కేలా చూస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మహక్కు అని ప్రకటించిన బాలగంగాధర్ తిలక్,లాలాలజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, గోపాలకృష్ణ గోఖలే వంటి మహనీయులు సామాన్య ప్రజలను ఒక తాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని నడిపించారన్నారు. గాంధీజీ రాకతో ఉద్యమంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిందని, వారి ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనమర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ వీవీ రామలింగేశ్వర్, డీసీ ఎస్.వెంకటరమణ,సెక్రటరీ శైలజవల్లి, డీడీ రామారావు, సిటీ ప్లానర్ జి.కోటయ్య, రెవెన్యూ, ఆర్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.తిలక్ రోడ్డులోని తమ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు టీడీపీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ జెండాను మన తెలుగువాడు పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణమని, అది స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు. కాగా పారిశుధ్యం పరంగా రాజమహేంద్రవరానికి ఇంకా స్వాతంత్ర్యం రాలేదన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల సహకారం చాలా అవసరమన్నారు. అందరం కలిసికట్టుగా పని చేసి నగరాన్ని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

● కోటిపల్లి బస్టాండ్ వద్ద స్వాతంత్ర సమరయోధుల పార్కులో ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యక్షుడు వి.భాస్కరరామ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాదిరాజు శ్రీనివాస్, దేశిరెడ్డి బలరామనాయుడు, అనూరాధ, జమ్మి రామారావు పాల్గొన్నారు. జాంపేటలో గాంధీ విగ్రహానికి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. కాలెపు గణేష్, గంపా గిరిబాబు, నల్లా శంకరరావు పాల్గొన్నారు. జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆవరణలో చైర్మన్ బొమ్మన జయకుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. రొబ్బి విజయశేఖర్, జామిశెట్టి గాంధీ, పూర్ణిమ ప్రసాదు, ద్వారా పార్వతీ సుందరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక వెంకటేశ్వర నగర్‌లో జవహర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉండవల్లి సత్యనారాయణ, సాయిబాబా, భాను ప్రసాద్, శ్రీనివాసులు, పాల్గొన్నారు. ఆర్యాపురంలోని ఆర్ఎస్ఎస్ సంఘ్ కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు జరిగాయి. గోదావరి విభాగ్ సహ కార్యదర్శి కామవరపు మోహనకృష్ణ, సేవకులు పాల్గొన్నారు. గోకవరం బస్టాండ్ వద్ద నన్నయ సంచార్ భవన్‌లో బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివేల రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. డీజీఎంలు సీహెచ్‌వీవీ సత్యనారాయణ, శైలజ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. జేఎన్ రోడ్డులోని ఆంధ్ర కేసరి డిగ్రీ కళాశాల జరిగిన వేడుకల్లో చైర్మన్ మద్దూరి శివ సుబ్బారావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గొర్ల రమణయ్య, ప్రిన్సిపాల్ వి.ఉదయకిరణ్, సిబ్బంది, విదార్థులు పాల్గొన్నారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆవరణలో న్యాయవాది వి.శ్రీనివాసరావు జెండా వందనం చేశారు. ఆర్యాపురం ఏబీ నాగేశ్వరరావు పార్కులో సీనియర్ సిటిజన్ డే కేర్ భవన్‌లో స్వాతంత్ర వేడుకలు జరిగాయి. అశోక్‌కుమార్ జైన్, కేకే సంజీవరావు, మారిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని వంగలపూడి జడ్పీ హైస్కూల్ వద్ద విద్యార్థులు సిబ్బంది భారతదేశం పటం వేసి పైన జాతీయ జెండా రంగులతో బుడగలు సింహద్వారంలా ఏర్పాటు చేశారు. ఈ కూర్పు పలువురిని ఆకట్టుకుంది.

రాజమహేంద్రవరం అర్బన్: స్థానిక విద్యుత్ కాలనీలోని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎందరో త్యాగధనుల పోరాటం ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన అన్నారు. బీజేపీ నాయకులు అధికారి లక్ష్మి, జీవీ రత్నారెడ్డి, మద్దిపాటి రజనీ, పేరిచర్ల ప్రభావతి పాల్గొన్నారు. అలాగే జిల్లా బీజేపీ కార్యాలయం ఎదుట నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. పిక్కి నాగేంద్ర జెండాను ఎగుర వేశారు. నాయకులు బొమ్ముల దత్తు, నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణారావు, రంగబాబు, రజనీ, రవిశంకర్, వీరా వీరాంజనేయులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు,డీపీవో సిబ్బంది పాల్గొన్నారు. కేంద్ర కారాగారంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. పర్యవేక్షణాధికారి గౌరవ వందనం స్వీకరించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఎస్.రాహుల్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. రాగద్వేషాలకు అతీతంగా సత్ప్రవర్తన అలవర్చుకోవాలని ఉప పర్యవేక్షణాధికారి రాజ్‌కుమార్ సూచించారు. విధుల్లో విశిష్ట సేవలందించిన సిబ్బందికి పురస్కారాలు, ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను రాహుల్ అందజేశారు.ఖైదీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. స్థానిక వైటీసీలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో డీపీఆర్వో వై.బాలకృష్ణ, ఇన్చార్జి ఏడీ ఎం.లక్ష్మణాచార్యులు, ఏఈ కె.శాంత కుమారి, జేఏ శేఖర్, కె.జయరాజు, టి.మనోహర్, ఎస్‌కే జానీ, బుల్లియమ్మ, రమణ పాల్గొన్నారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్ వద్ద అధ్యక్షుడు కుడుపూడి పార్థసారధి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విలేకరులు, ఫొటోగ్రాఫర్లు అప్పలనాయుడు, ఫయాజ్, గోపాలకృష్ణ, హరిగణేశ్, ఆనంద్, రాఘవరావు, డి.శ్రీనివాస్, మధు, విశ్వనాథ్, నాగేంద్ర పాల్గొన్నారు.

రంగంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వీవీ సాయిబాబు అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఎంపీటీసీ పేపకాయల రాంబాబు విచ్చేశారు. విశిష్ట అతిథి వైస్ ఎంపీపీ రాయుడు రాంబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రంగంపేట జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం వి.పార్థసారధి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ గెద్దాడ దుర్గారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిత్రలేఖనం, వ్యాచరసన, వక్తృత్వం, క్రాఫ్ట్ పోటీల్లో విజేతలకు, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు వేషధారణలు ఆకట్టుకున్నాయి. పలు కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవిందు, బలిరెడ్డి దుర్గారావు, బీజేపీ మండలాధ్యక్షుడు ఎం.సాయిరామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అనపర్తి: అనపర్తిలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో మహాత్ముడి విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముందుగా రామవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గిరిడా గంగాభవాని ఆధ్వర్యంలోను, పొలమూరులోను జరిగిన వేడుకల్లోను ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం అనపర్తిలోని కూటమి కార్యాలయంలోను, బాబూ జగ్జీవన్ నగర్‌లోను, కెనాల్ రోడ్డులోని బీజేపీ స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి మహనీయులు చిత్రపటాలకు నివాళులర్పించారు. మహనీయుల త్యాగాలను మరువరాదని అన్నారు. కార్యక్రమాల్లో పలువురు సర్పంచ్‌లు, కూటమి నాయకులు పాల్గొన్నారు. డాన్స్ అకాడమీ విద్యార్థుల ప్రదర్శనలు అలరించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ సుమంత్, ఏరియా ఆసుపత్రి వద్ద డాక్టర్ తాడి రామగుర్రెడ్డి, జూనియర్ సి విల్ జడ్జి కోర్టు వద్ద న్యాయమూర్తి ప్రసన్న జాతీయ జెండాను ఎగురవేశారు.

గోకవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సుంకర శ్రీవల్లి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు రామకృష్ణ, ఆర్టీసీ డిపో వద్ద మేనేజర్ మార్గరేట్, ఉపాధి కార్యాలయం వద్ద ఏపీవో అప్పలరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పవన్‌కుమార్, భూపతిపాలెం గురుకుల పాఠశాల వద్ద చైర్మన్ గల్లా రాము, కేవీఎస్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ప్రసాద్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొమరం శ్రావణి, ఫారెస్ట్ కార్యాలయం వద్ద రేంజర్ కొండలరావు, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ సుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఎగురవేశారు.

రాజమహేంద్రవరం రూరల్: మండలంలోని తొర్రేడు, వెంకటనగరం, కాతేరు, శాటిలైట్ సిటీ, బొమ్మూరు, హుకుంపేట, రాజవోలు, కోలమూరు, పిడింగొయ్యి తదితర గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, కోలమూరు, శాటిలైట్ సిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఉద్యోగి తమ కర్తవ్యాలను అంకిత భావంతో పారదర్శకతతో ప్రజాసేవే ధ్యేయంగా పని చేయాలని కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఏవో ప్రసాద్, పంచాయతీ రాజ్ జేఈ సంపత్, హెచ్ఎం ప్రశాంతి, రాముడు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, నారాయణగౌడ్, దండమూడి శ్రీహరి, గోక శ్రీను పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీఆర్‌వో సీతారామమూర్తి, డీఎల్‌డీవో వీణాదేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తొర్రేడు సొసైటీ వద్ద త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు దండమూడి బాపినీయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కురుకూరి కిషోర్, కొత్తపల్లి సత్యనారాయణ, సీఈవో కేవీవీ సత్యనారాయణ, విన్నకోట శేషాచార్యులు, రామారావు పాల్గొన్నారు.

బిక్కవోలు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తేతలి సుమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వి.రవిచంద్రకుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్యకృష్ణ, పంచాయతీలో సర్పంచ్ సరెళ్ల సుమలత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కూటమి నాయకులు పల్లి వాసు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, సింగారపు రామారావు, గొర్రెల త్రిమూర్తులు, ఓవి. కృష్ణ పాల్గొన్నారు. పందలపాక జెండా సెంటర్‌లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. సర్పంచ్ పద్మావతి, సొసైటీ చైర్మన్ పడాల సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. రంగాపురం పంచాయతీలో సర్పంచ్ గండికోట వీరభద్రరావు, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ ఎన్‌వీ లక్ష్మణరావు జెండా ఎగురవేశారు. ఎంపీటీసీ కేతా ఏసురత్నం, అప్పలస్వామి, జోష్‌బాబు, గౌరిశంకర్, లీల పాల్గొన్నారు. ఆరికరేవుల, పందలపాక, ఊలపల్లి పంచాయతీల్లో సర్పంచ్‌లు రెడ్డి నాగవేణికుమారి, సబ్బారపు పద్మావతి, బండారు రమ్య జాతీయ జెండాలు ఎగుర వేశారు. కొంకుదురు పంచాయతీలో సర్పంచ్ సత్తి వీరమణి జెండాను ఎగురవేసారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. జడ్పీటీసీ రొంగల పద్మావతి, ఎంపీటీసీలు పీవీ. అమ్మిరెడ్డి, కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విద్య.. ఆధునిక స్వాతంత్ర్య పోరాటం: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్య మన ఆధునిక స్వాతంత్ర్య పోరాటం కావాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నన్నయ వర్శిటీలో వీసీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఎన్ఎస్ఎస్, విశ్వవిద్యాలయ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంఖ్యాక స్వాతంత్ర్య సమరయోధుల జన్మ స్థలమైన పవిత్ర గోదావరి భూమిలో దాని అసంపూర్ణ కలలను నెరవేర్చుకోవడానికి మనమంతా కృషిచేయాలని అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో యువత విద్యలో ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు హాజరైన ఎంపీఈడీ విద్యార్థి ఎన్.వెంకటరమణకు ధ్రువపత్రం, జ్ఞాపిక అందజేసి అభినందించారు. అలాగే గుజరాత్‌లో జరిగిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమగ్రత శిబిరానికి హాజరైన విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల విద్యార్థులకు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. సారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన యూనివర్శిటీ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి అవార్డుతోబాటు నగదు బహుమతులు అందించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ధ్రువపత్రాలు అందజేసారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, వ్యాయామ విద్య అధ్యాపకులు, వర్శిటీ అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం అంటే బాధ్యత: పీడీజే

రాజమహేంద్రవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 'స్వాతంత్ర్యం అంటే రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, బాధ్యత కూడా' అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. తొలుత పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుతూ ప్రజలకు న్యాయం అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అవినీతి రహిత పాలన, సమానత్వం, విద్యా విస్తరణ, పేదల సంక్షేమం వంటి అంశాలు దేశాభివృద్ధికి కీలకమని స్పష్టంచేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.



దివాన్‌చెరువు శ్రీచైతన్య స్కూల్లో జెండా వందనం చేస్తున్న ఎస్ఐ నాగార్జున



జాతీయ నాయకుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న పీడీజే సునీత



అనపర్తిలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

మహిళల అభ్యున్నతికి కృషి



గోకవరంలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

గోకవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రవేశ పెడుతోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీశక్తి పథకాన్ని ప్రభుత్వం శుక్రవారం ప్రారంభించింది.ఈ సందర్భంగా గోకవరం ఆర్టీసీ డిపోలో నెహ్రూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీకి చెందిన ఐదు రకాల బస్సుల్లో మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. అయితే అవసరం మేరకే ప్రయాణాలు చేయాలన్నారు.ఆటో కార్మికుల జీవనోపాధిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రయాణికుల కోరిక మేరకు గోకవరం-జగ్గంపేట షెటిల్ బస్సు సర్వీసులను పునః ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిపో మేనేజర్ మార్గరేట్ మాట్లాడుతూ ప్రస్తుతం తమ డిపో నుంచి రోజూ 19,250 మంది ప్రయాణిస్తుండగా, అందులో సుమారు 7వేల మంది మహిళలు ఉంటున్నారని, స్త్రీశక్తి పథకం అమలుతో 8వేల మందికి పైగా ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు గోకవరం నుంచి రాజపూడి, గోవిందపురం మీదుగా కాకినాడ వరకు కొత్తగా బస్సు సర్వీసును ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ ప్రయాణికులతో కలిసి కొంతదూరం బస్సులో ప్రయాణించారు.కార్యక్రమంలో డిపో ఎస్టీఐ అప్పారావు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

అనపర్తి: అనపర్తి బస్టాండ్‌లో అనపర్తి-బిక్కవోలు ఉచిత బస్సు సర్వీసును ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆపై ఆయన మహిళలతో కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు.చంద్ర బాబు చెప్పిన ప్రతి హామీని నిలబెట్టుకంటున్నారన్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి నాయకులు, మహిళా శక్తి ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బిక్కవోలు లక్ష్మీగణపతికి పూజలు

బిక్కవోలు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తిలో భాగంగా శుక్రవారం రాత్రి అనపర్తిలో ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రయాణికులు, కూటమి నేతలతో కలసి బిక్కవోలు లక్ష్మీగణపతిని దర్శించి ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు జరిపారు.కూటమి నాయకులు పల్లి వాసు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, బేరా వేణమ్మ, వైదాడి వెంకటేశ్వరరావు, గొర్రెల త్రిమూర్తులు, ఓవి. కృష్ణ ఆలయ ఈఓ ఆకెళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

కోరుకొండ: మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఆమె కోరుకొండ బస్టాండ్‌కు చేరుకొని ఉచిత బస్సులో మొదటి జీరో ఛార్జీ టికెట్ ఒక మహిళకు ఇచ్చి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బస్సులో ప్రయాణించిన ప్రతి మహిళకు ఒక జాకెట్ ముక్కను కానుకగా అందించారు.అనంతరం వారితో పాటు బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ, అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొ ర, తాటికొండ శ్రీను, బత్తుల గోపాలకృష్ణ, తాటికొండ బుజ్జి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని కూటమి నాయకులు ప్రారంభించారు. ముందుగా మహిళలు హారతులిచ్చి, కొబ్బరికాయలు కొట్టి బస్సును ప్రారంభించారు. అనంతరం మహిళా ప్రయాణికులకు జనసేన వీరమహిళలు జాకెట్ ముక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సూర్యావతి, సీతానగరం సొసైటీ అధ్యక్షుడు మట్ట వెంకటేశ్వరరావు, చెరుకూరి ఫణి, బీజేపీ మండలాధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, మట్ట కాపు, వీరన్న మద్దాల ఏసుపాదం, బాబు, మట్ట నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సీతానగరంలో బస్సును ప్రారంభిస్తున్న కూటమి మహిళలు

నలుగురిని దత్తత తీసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మనకున్న దానిలో కొంత సమాజ సేవ కోసం కేటాయించాలని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పిలుపునిచ్చారు. శుక్రవారం తన పుట్టిన రోజు సందర్భంగా పీ4 పథకంలో భాగంగా నలుగురిని దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంబీబీఎస్‌లో చేరిన కోటిచింతల కశ్యప్‌కు రూ.15 వేల నగదు, దివ్యాంగురాలైన బేతల కృష్ణవేణికి వీల్ చైర్, యాండ్ర పైడియ్యకు ట్రైసైకిల్, చిరు వ్యాపారి శీలం నాగరాజుకు తోపుడు బండిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజం కోసం ప్రతిఒక్కరూ మనవంతు సహకారం అందించాలన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరఫున నిత్యం పేదలకు ఏదొక సహాయం చేస్తూనే ఉంటామన్నారు. కాగా అప్పారావు పుట్టిన రోజు సందర్భంగా తిలక్ రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద భారీ కేక్‌ను సతీమణి వీరరాఘవమ్మతో కలిసి ఆయన కట్ చేశారు.

తిరంగా ఎగరంగా!
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
శనివారం 16 ఆగస్టు 2025 | 5


కాకినాడలో జెండా వందనం చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


కాకినాడ


తూర్పుగోదావరి


కోనసీమ


అల్లూరి జిల్లా

మదిమదిలో దేశభక్తి ఉప్పొంగింది.. జైహింద్.. జైహింద్ నినాదాలతో మార్మోగింది.. వినువీధిలో మువ్వన్నెల జెండాను చూస్తూ జనం మురిసి పోయారు.. మరికొంత మంది తమ గుండెలపై జెండాను మోస్తూ గర్వంగా ఫీలయ్యారు.. ఎక్కడ చూసినా.. ఎటు చూసినా జనం మువ్వన్నెల సందడిలో మునిగితేలారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా కేంద్రంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జెండాను ఎగురవేశారు. తూర్పుగోదావరి జిల్లాలో మంత్రి కందుల దుర్గేష్, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి వాసంశెట్టి సుభాష్, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్ దినేష్‌కుమార్ జెండా ఎగురవేశారు.



నిడదవోలులో చిన్నారి గాంధీ
కొవ్వూరులో చిన్నారుల దేశభక్తి
మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్
ఎమ్మెల్యే బత్తుల
నమస్కరిస్తున్న ఉమ్మడి జిల్లా జడ్జి గంధం సునీత

జయహో

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం

- అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం
- 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం
- కూటమి పాలన సూపర్ హిట్
- జెండా వందనంలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అడుగులు వేస్తున్నాం... అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం.. పీ4లో భాగంగా మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానిస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కాలేజీలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వరుసగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలందరికీ ఉచిత ప్రయాణ పథకాలు అమలు చేశామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, రూ.3 వేల నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు రూ.1500 ఆర్థిక సహాయం వంటి వాటిని రానున్న రోజుల్లో అమలు చేస్తామని వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా కింద 17 కేటగిరీల్లో పింఛన్లు అందిస్తున్నా మన్నారు. జిల్లాలో ఐదు అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నామన్నారు.అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో తొలి విడతగా లక్షా 14 వేల 991 మంది రైతులకు రూ. 57 కోట్ల 50 లక్షలు, పీఎం కిసాన్ కింద 20వ విడతలో లక్షా 3 వేల 834 మందికి రూ.20 కోట్ల 76 లక్షలు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద 17 కేటగిరీల్లో 2 లక్షల 36 వేల 331 మందికి ప్ర నెలా 1న రూ. 103కోట్ల 26 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అమలు చేస్తున్నా మన్నారు. జిల్లాలో అఖండ గోదావరి పథకం కింద రూ.94.44 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాజానగరం మండలం కలవచర్లలో 104 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన పారి శ్రామిక పార్కు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. పుష్కరాలకు రుడా ద్వారా రూ.5.52 కోట్లతో రాజమహేంద్రవరంలో రోడ్లు, పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు.జిల్లాలో గనుల శాఖ ద్వారా ఇప్పటి వరకూ 36 లక్షల 24 వేల టన్నుల ఇసుకను ప్రజలకు ఉచితంగా సరఫరా చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు.కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా జిల్లా అభివృద్ధి చేస్తున్నా మన్నా రు.స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను సత్కరించారు.కా ర్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బల రామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు,జేసీ చిన్నరాముడు, ఎస్పీ డి.నరసింహకిశోర్ తదితరులు పాల్గొన్నారు.


గిరిజన నృత్యం చేస్తున్న మంత్రి దుర్గేష్


జెండా వందనం చేస్తున్న మంత్రి దుర్గేష్


డీఆర్‌వో సీతారామ్మూర్తికి ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్, ఎస్పీ


అప్పలకొండ | వాసుదేవరావు | నరసింహరావు
సుబ్బారావు | రాణి సుస్మిత | తిలక్‌కుమార్ | వెంకటేశ్వరరావు | మాధవరావు
రామలింగేశ్వర్ | వైఎస్ఎన్ మూర్తి | సరళవందనం | దివ్యశ్రీ | కె.గోపినాథ్
వీణాదేవి | భాస్కరరెడ్డి | ఎన్.పద్మ | డాక్టర్ ప్రియాంక | డాక్టర్ సూర్యప్రభ
సునీల్ వినయ్ | నిర్మలకుమారి | సురేష్‌కుమార్ | ఎన్‌వీఎస్ మూర్తి | సుభాషిణి

ఉత్తమ అధికారులు 437

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 70 మంది జిల్లా అధికారులు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.అన్ని ప్రభుత్వ విభాగాల్లో 437 మంది వివిధ కేడర్ల అధికారులు,ఉద్యోగులకు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్, జేసీ చిన్నరాముడు ప్రశంసాపత్రాలు అందజేశారు.


అదిరెను..శకటం

12 శకటాల ప్రదర్శన

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వివిధ దళాల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కవాతుకు పరేడ్ కమాండర్‌గా డీఏఆర్ టీవీఆర్‌కే కుమార్ నాయకత్వం వహించారు. కవాతులో సన్మాన్ గార్డ్, సివిల్ పురుషులు, ట్రాఫిక్, సివిల్ మహిళలు, హోం గార్డులు, ఎన్‌సీసీ బాలికలు, యువ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ బాలురు వంటి 8 దళాలు పాల్గొన్నాయి. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 12 శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఏపీఈపీడీసీఎల్ (విద్యుత్ సంస్థ)శకటం ప్రథమ, వ్యవసాయం అండ్ హార్టికల్చర్ ద్వితీయ, సాంఘిక సంక్షేమశాఖ శకటం తృతీయ, పశుసంవర్ధకశాఖ శకటం నాలుగో స్థానం, పర్యాటకశాఖ శకటం ఐదో స్థానం సాధించాయి.

మువ్వన్నెల ప్రదర్శన



రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో పరేడ్


జట్టుగా..కలిసికట్టుగా..


మహిళల ఉచిత బస్ పథకం ప్రారంభించి అదే బస్‌లో ప్రయాణిస్తున్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కలెక్టర్ ప్రశాంతి.. అందరికీ బస్ టిక్కెట్లు కొనుగోలు చేస్తున్న మంత్రి దుర్గేష్

ఆర్టీ షీ బస్

మహిళల ఉచిత బస్ పథకం ప్రారంభించిన మంత్రి దుర్గేష్


కొవ్వూరులో టిమ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి..


నల్లజర్లలో బస్ ఎక్కిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మహిళలకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, మహిళా సాధికారత కోసమే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి - మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని మంత్రి దుర్గేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులతో కలిసి మంత్రి దుర్గేష్ కొంతదూరం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు.ఈ మేరకు టిక్కెట్ కూడా కొనుగోలు చేశారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుందనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కూటమి సంక్షేమంతో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రాలేదని, రాష్ట్రంలో ప్రతిపక్షం అనే మాటే లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణాధికారి వైఎస్ఎన్ మూర్తి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, డీఎం మాధవ్ పాల్గొన్నారు.



మహిళలకు ప్రయోజనం

ఉచిత బస్ పథకం మాలాంటి దిగువ మధ్య తరగతి మహిళలకు ఎంతో ఉపయోగకరం. చిన్నపాటి ఉద్యోగాలు చేసుకునేవారికి మరింత ప్రయోజనం.ఉచిత బస్సు వల్ల పుణ్యక్షేత్రాలకు, పండుగలు, ఇతర సమయాల్లో రాకపోకల ఖర్చులు తగ్గుతాయి. కుటుంబ ఆదాయంలో ఎంతో కొంత మిగులుతుంది.


రాజమండ్రిలో ఉచిత బస్ ఎక్కి మహిళల అభివాదం

కన్నుల పండువగా..

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంగన్వాడీ చిన్నారుల ఫ్యాషన్ డ్రెస్ కాంపిటీషన్ ఆకట్టుకుంది. ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు జయం మనదే అంటూ నృత్య ప్రదర్శన చేశారు. ప్రభుత్వ సంగీత కళాశాల, ట్రిప్స్ ఇంటర్నేషనల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్, గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆనందనగర్, లాలాచెరువు మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులు దేశభక్తి స్ఫూర్తి ప్రదర్శనలు చేశారు. సంక్షేమ శకటంతో పాటు వచ్చిన వారు గిరిజన నృత్యం చేస్తుండగా మంత్రి దుర్గేష్ వారితో జతకలిశారు. కొద్దిసేపు థింసా నృత్యానికి అడుగుల వేశారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ, ఆనందనగర్ మునిసిపల్ స్కూల్ ద్వితీయ, ట్రిప్స్ స్కూల్ తృతీయ స్థానంలో నిలిచాయి. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేశారు.


అడిషనల్ ఎస్పీలు మురళీకృష్ణ, ఏవీ సుబ్బరాజు, చెంచురెడ్డి, డీఎస్పీలు రవికుమార్, రమేష్‌బాబు, విద్య శ్రీకాంత్‌లకు ఉత్తమ సేవా పతకాలు అందజేస్తున్న మంత్రి దుర్గేష్ చిత్రంలో కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ కిశోర్



పల్లెకు స్వచ్ఛ రథం!

ప్రారంభించిన మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పల్లెల్లో పెరుగుతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి స్వచ్ఛ రథం కార్యక్రమం ఒక మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్సులో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో స్వచ్ఛ రథం వాహనాలను కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిషోర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అందరం కలిసికట్టుగా స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. స్వచ్ఛ రథం రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలో ఇంటింటా తిరుగుతూ గృహాల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటికి ప్రత్యామ్నాయంగా స్నానం సబ్బులు, బట్టలు ఉతికే సబ్బులు, నూనె ప్యాకెట్లు, ఉల్లిపాయలు వంటి సరుకులను అందజేస్తారన్నారు.



కేంద్ర కారాగారం డీ-అడిక్షన్ సెంటర్‌లో పోస్టులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్‌లో తాత్కాలికంగా విధులు నిర్వర్తించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జైళ్ల శాఖ కోస్తాంధ్ర ప్రాంత డీఐజీ ఎంఆర్ రవికిరణ్ తెలిపారు. ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, అకౌంటెంట్ కం క్లర్క్, కౌన్సెలర్, సామాజిక కార్యకర్త, నర్సు(పురుష), వార్డుబాయ్, పీర్ ఎడ్యుకేటర్ పోస్టులు ఉన్నాయన్నారు.ఆసక్తి కలిగిన 21 నుంచి 35 ఏళ్లలోపు వారు సెప్టెంబరు 15లోపు రిక్రూట్‌మెంట్ చైర్మన్ కం డీఐజీ, జైళ్ల శాఖ కోస్తాంధ్ర ప్రాంతం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా, రాజమహేంద్రవరం అడ్రసులో దరఖాస్తులు అందజేయాలని, పోస్టులో కూడా పంపించవచ్చన్నారు. అర్హతలు తదితర వివరాలు కేంద్ర కారాగార నోటీసు బోర్డులో ప్రదర్శించామని, నేరుగా వచ్చి పరిశీలించుకోవచ్చన్నారు.

కొవ్వూరు



మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు , చైర్‌పర్సన్ రత్నకుమారి, తదితరులు



నల్లజర్ల హైస్కూల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

ముువ్వన్నెల రెపరెపలు

● వాడవాడలా ఘనంగా పంద్రాగస్టు ● పెద్దసంఖ్యలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు

కొవ్వూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య ఫలాలు ప్రతిఒక్కరికీ అందించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణం, మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి ఎం.అనురాధ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, 2వ అదనపు మెజిస్ట్రేట్ కే.నాగలక్ష్మి, న్యాయవాదులు, గుమస్తాలు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాణీ సుస్మిత, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముప్పిడి జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంటమణి రామకృష్ణారావు, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, ఉద్యోగులు పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జీ.సందీప్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ బావన రత్నకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి.విశ్వం, రూరల్ సీఐ కార్యాలయంలో సీఐ కె.విజయ్‌బాబు, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కె.శ్రీహరిరావు జెండాలను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వీవీఎస్ చౌదరి ఆధ్వర్యంలో ఎంపీపీ కాకర్ల నారాయుడు, ఏబీఎన్ పీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.ఎం.రామ్మోహన్, లిటరరీ క్లబ్ కల్యాణ మండపంలో అధ్యక్షుడు పరిమి గెరట మోహనరావు ఆధ్వర్యంలో జెండా వందనం నిర్వహించారు. అలాగే పట్టణ, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లోనూ వేడుకలు జరిగాయి. కొవ్వూరు టోల్‌గేట్ సెంటర్‌లోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు డేగల రామ్‌కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.సునీత, నియోజవర్గ వైసీపీ కార్యాలయంలో కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నిడదవోలు: ఎందరో మహాత్ముల త్యాగఫలాన్ని మనమంతా అనుభవిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై జెండాను ఎగురవేశారు. అనంతరం పురపాలక సంఘం, సచివాలయం, మెప్మా, శానిటేషన్ వాటర్‌వర్క్స్ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఉత్తమ ప్రశంసాపత్రాలు అందజేశారు. మునిసిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, వైస్ చైర్మన్ షేక్‌వజీ రుద్దీన్, కౌన్సిలర్లు షువ్వల రతీదేవి, గంగుల వెంకటలక్ష్మి, గోపిరెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్‌లో ...

మనకి స్వాతంత్ర్యం అందించిన మహానుభావుల జీవిత చరిత్రను విద్యార్థులంతా చదవాలని సీఐ పీవీజీ తిలక్ అన్నారు. శుక్రవారం సమిశ్రగూడెం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన వేడుకలకు సీఐ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌ఐలు బాలాజీ సుందరరావు, జగన్మోహన్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ వేషధారణలో బాలుడు

పంద్రాగస్టులో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో 175 అడుగుల పతాకంతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కన్వీనర్ జువ్వల రాంబాబు మాట్లాడుతూ మతసామరస్యం వర్ధిల్లాలి, దేశ సమైఖ్యతను కాపాడాలంటూ ర్యాలీ నిర్వహించారు. ఇందులో ఒక బాలుడు మహాత్మా గాంధీ వేషధారణలో విశేషంగా ఆకట్టుకున్నాడు.

నల్లజర్ల: స్వాతంత్ర్య ఫలాలు మనమంతా అనుభవిస్తున్నామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో వారు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్లజర్ల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జాతి నాయకుల స్పూర్తితో విద్యార్థులు తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, కోడూరి నారాయణ, పోతవరంలో జరిగిన కార్యక్రమంలో పసుమర్తి రతీష్,అబ్బూరి నరేష్, చీపురుగూడెంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు చెల్లు పెద్దరామన్న,కూసంపూడి బుజ్జి, గుళ్లపూడి వెంకటరత్నం, నల్లజర్ల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాయుడు పాల్గొన్నారు.

పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో

మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.కల్వరి ప్రేయర్ హౌస్ నందు మండలాధ్యక్షులు డి జోషప్ పాల్గొని జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి ఎన్. సురేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్స్ డి.శ్యాంబాబు, మరపట్ల జోజి పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని పలుచోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ లక్ష్మీలావణ్య పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్ సత్యనారాయణ, రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు చిట్టబ్బాయి,వీఆర్‌వోలు, పోలీస్‌సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పలు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ చక్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ హారికాగుప్త ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి పతాకావిష్కరణ చేశారు. తాళ్లపూడి బస్టాండ్ సెంటరులో యువ చైతన్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకల్లో పాల్గొన్న సాయిస్ఫూర్తి హాస్పటల్ సీఈవో గూడా విజయరాజు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు సీనియర్ పాత్రికేయులు అప్పన రాజాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రజనీ కుమార్, బీవీ సత్యనారాయణ, మలపర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెరవలి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెరవలిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద పతాకాలు ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షుడు కార్చెర్ల సీతారామ్ ప్రసాద్, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరంజన్, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ వెంకటేశ్వర రావు పతాకాలు ఎగురవేశారు. కానూరు, తీపర్రు, కాకరపర్రు, అజ్జరం, పెరవలి, కొత్తపల్లి, నల్లాకుల వారిపాలెం, కాపవరం, ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, పీ.వేమవరంలో పంచాయతీలు వద్ద సర్పంచ్‌లు, సొసైటీలు వద్ద సొసైటీ అధ్యక్షులు పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్‌లు పతాకాలు ఎగుర వేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రముఖులు, ఆయాపార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు: మండలంలో వాడవాడలా జెండా పండుగను శుక్రవారం వేడుకగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ ఎం. మెరికమ్మ, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఉనమట్ల మనశ్శాంతి జెండాను ఎగురవేశారు. కార్యదర్శి అహ్మద్ ఆలీ పాలకవర్గ సభ్యులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు పాలకర్తి ప్రభాకర చౌది, బి. రాంబాబు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మట్టా వీరాస్వామి జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో ఆర్. శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది. ఊనగట్ల సొసైటీ ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు బొల్లిన శివ నాగేంద్ర జెండాను ఎగురవేశారు. సొసైటీ కార్యదర్శి కేతనపల్లి శ్రీనివాసరావు, లయన్స్‌సభ్యులు నందిగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గోపాలపురం: మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో జీ.రాజమనోహర్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం వద్ద అజయ్‌బాబు, ఏఎంసీ కార్యాలయం వద్ద యద్దనపూడి బ్రహ్మరాజు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ పీ.మనోహర్ జెండా వందనం చేశారు. మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

ఉండ్రాజవరం: మండలంలో శుక్రవారం వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి జాతీయపతాకాన్ని ఎగుర వేశారు. తహశీల్దార్ కార్యాలయం , పీహెచ్‌సీ, ఎంఈవో కార్యాలయం వద్ద జెండాలను ఎగుర వేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, సొసైటీలు వద్ద గ్రామసర్పంచ్‌లో, ఇటీవల నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు జాతీయజెండాలను ఎగురవేసారు. పోలీస్‌స్టేషన్, హైస్కూల్‌లోనూ జాతీయ పతాకాలను ఎగుర వేశారు.

దేవరపల్లి: స్వాతంత్ర్య కోసం ఎందరో మహానుభావులు పోరాటం చేయడం వల్లే ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.శ్రీనివాస్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కడిమి వీరకుమారి, మండలంలోని ఆయా సొసైటీల వద్ద సొసైటీ చైర్‌పర్సన్‌లు అంద్రూ అనిల్, గన్నమని గోపాలకృష్ణ, పెనుమత్స సుబ్బరాజు, కరుటూరి శ్రీరామ్మూర్తి, కవల సీతారత్న సూర్యకుమారి, కోడూరి వెంకటరత్నం జెండాలను ఆవిష్కరించిన వారిలో ఉన్నారు. గ్రంథాలయం వద్ద జడ్పీటీసీ స్వర్ణలత జెండాలను ఆవిష్కరించారు. చెత్త నుంచిసంపద కేంద్రం వద్ద పంచాయతీ కార్మికులు, సిబ్బందికి జడ్పీటీసీ స్వర్ణలత గ్రామసర్పంచ్ వీరకుమారి, కార్యదర్శి రవికిశోర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక గాంధీ మహత్ముని విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు సుంకర దుర్గారావు, కరుటూరి బాలాజీ, కాట్రుభీమరాజు, కొండపల్లి దొరయ్య కరుటూరి శ్రీనివాస్, యాగంటి బుల్లబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.



నిడదవోలు : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ



ఉండ్రాజవరం : ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీపీ యల్లారీశ్వరి



దేవరపల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు

త్రీమెన్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం



కొత్తపల్లి సొసైటీ అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తున్న సత్యనారాయణ, సభ్యులు

పెరవలి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో త్రీమెన్ కమిటీ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తపల్లి సహకార సంఘ అధ్యక్షుడిగా సలాది సత్యనారాయణ, సభ్యులుగా కేతానాగేశ్వరరావు, మానికిరెడ్డి నాగ రామకృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో అబ్బిశెట్టి సత్తిరాజు, నల్లాకుల వెంకటేశ్వరరావు, సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, బండారు బాబి పాల్గొన్నారు. అన్నవరప్పాడులో పొప్పుప్పు వెంకట నాగేశ్వరరావు అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు.

గాంధీజీ వేషధారణలో అలరించిన కార్తీక్



గాంధీజీ వేషధారణలో కార్తీక్

దేవరపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థి సలాది కార్తీక్ గాంధీ వేషధారణలో అలరించాడు. జాతీయ జెండాను చేతపట్టి వందేమాతరం గీతాన్ని ఆలపించాడు.

స్త్రీ శక్తి పథకం ప్రారంభించడం ఆనందంగా ఉంది : మంత్రి

నిడదవోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం హయాంలో నిడదవోలుకు తిరిగి పూర్వవైభవం తీసుకువస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సులను ప్రారంభించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్‌లో భాగంగా ఈ రోజు ఈ పథకాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి కట్టుగా పనిచేస్తూ ఒక్కొక్క హామీని నెరవేర్చుతున్నారన్నారు. మహిళలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే నిడదవోలు డిపో నుంచి రోజుకు 15 వేల మంది వరకు ప్రయాణిస్తుండగా, వీరిలో సుమారు 8 వేల వరకు మహిళలే ఉన్నారన్నారు. అంతేకాకుండా డిపోలో మరిన్ని బస్సులు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందన్నారు. అనంతరం స్త్రీ శక్తి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని రిబ్బన్ కత్తిరించి వారిద్దరు ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, డిపో మేనేజర్ ధనుంజయ్, కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, బండి సత్యనారాయణ, వెలగన సూర్యారావు కూటమి నాయకులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



సర్వీసులను రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్, శేషారావు

కొవ్వూరు: అన్నిరంగాల్లో మహిళలను ప్రోత్సహించి, ముందుకు తీసుకువెళ్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళలకు జీరో టిక్కెట్లు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీలో మహిళలకు పెద్దపీట ఉంటుందన్నారు. అలాగే ఆస్తిహక్కులో సమానహక్కు, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్, ప్రభుత్వం అందించే పక్కా గృహాల్లోని పట్టాలు మహిళల పేరునే ఇచ్చిన ఘనత అన్న నందమూరి తారకరామారావుకే దక్కుతుందన్నారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు గొర్రెల శ్రీధర్, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంటమణి రామకృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మద్దిపట్ల శివరామకృష్ణ, దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, వట్టికూటి వెంకటేశ్వరరావు, చావా శ్రీనివాసరావు, జొన్నలగడ్డ శ్రీనివాస్, మద్దిపట్ల సురేష్, గారపాటి శ్రీదేవి, బొల్లిన నాగేంద్ర, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరులో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, పక్కన కూటమి నేతలు

సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ : మద్దిపాటి

నల్లజర్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం నల్లజర్ల బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా బస్సు ఎక్కి రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. పురుషులతో సమానంగా నేటి మహిళలు సమాజంలో పోటీ పడుతున్నారని, అన్నిరంగాల్లో రాణించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.



నల్లజర్లలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

సొసైటీలు అండదండగా నిలవాలి : ఎమ్మెల్యే



దుద్దుకూరులో సొసైటీ చైర్‌పర్సన్ , సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

దేవరపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సొసైటీలు రైతులకు అండదండగా నిలవాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. మండలంలోని దుద్దుకూరు గ్రామంలో సొసైటీ చైర్‌పర్సన్‌గా కరుటూరి శ్రీరామ్మూర్తి, సభ్యులుగా కాట్రు రంగారావు, పెనుబోతుల గంగరాజు బాధ్యతలు చేపట్టారు. వీరితో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్ర బాబు నాయుడు విజనరీ పాలన, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సహకారం, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తోడ్పాటుతో రాష్ట్రంలో సుపరిపాలన అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సువర్ణరాజు, టీడీపీ నాయకులు కరుటూరి ధనుంజయ, ముళ్లపూడి దొరాజీ, కొయ్యలమూడి తాతారావు, కంటిపూడి సుబ్బారావు, కే.రవికుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు ఆంద్రూ అనిల్, పెనుమత్స సుబ్బరాజు, ముళ్లపూడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దుద్దుకూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కరుటూరి ధనుంజయ రూ. తొమ్మిది లక్షలు విలువైన శాంతిరథాన్ని మాన వత స్వచ్ఛంద సంస్థకు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు బళ్లా సూర్యచక్రం, కేసిరాజు రాజ్‌కుమార్, బండి సూర్యప్రకాశ్, టీడీపీ నాయకులు ఆచంట చినశేషారావు, ముళ్లపూడి దొరాజీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



అమ్మవారి ఆలయంలో సామూహిక వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు

నిడదవోలు, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి) : తిమ్మరాజుపాలెంలో వేంచేసియున్న కోటసత్తెమ్మ వారి ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. సుమారు 1500 మందికి పైగా ముత్తయిదువులు ఈ వ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎన్వీ కేపే శర్మ వారిచే పూజలు చేయించారు. దేవస్థానం వారిచే పసుపు కుంకుమ, గాజులు, ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రవిశంకర్, దేవస్థానం సహాయ కమిషనర్ వి.హరి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఉత్తమ అవార్డు

దేవరపల్లి, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో దేవరపల్లి తహశీల్దార్ ఎం.శ్రీనివాస్ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఉత్తమ సేవలను గుర్తించి దీనికి ఎంపిక చేశారు. అందులో భాగంగా మంత్రి కందుల దుర్గేశ్, కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అలాగే పల్లంట్లకి చెందిన బలుసు సత్యనారాయణకు ఉత్తమ సామాజిక సేవా కార్యక్రమాలకు సంబంధించి మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



మంత్రి నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న శ్రీనివాస్



ఉండ్రాజవరం మండలం చివటం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న జీవీవీ సత్యనారాయణ జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికయ్యారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా శుక్రవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంతి నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. - ఉండ్రాజవరం, ఆంధ్రజ్యోతి

ఏఎస్‌వో జోడాలకు ... ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రదానం

గోపాలపురం, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో మంత్రి కందుల దుర్గేశ్, జిల్లా కలెక్టర్ పీ.ప్రశాంతి చేతుల మీదుగా ఏఎస్‌వో జోడాల వెంకటేశ్వరరావు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా జోడాల మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం సంకల్పించిన పీ4లో అత్యున్నత ప్రతిభ కనపరిచినందుకు ఈ అవార్డు దక్కిందన్నారు. దీంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన్ని తహశీల్దార్ అజయ్‌బాబు, ఆర్ఐ నాగసునీత, సీనియర్ అసిస్టెంట్ హరీష్, నల్లరాజు, డిప్యూటీ తహశీల్దార్ సాంబశివరావు, వీఆర్వోలు, తదితరులు అభినందించారు.